మోటర్ హారన్, సామాన్ల గలగల. గేటు శబ్దం, అన్నీ ఒక్కసారిగా ప్రశాంతంగా నిద్రిస్తోన్న "ప్రదీప్"ను ఉలిక్కిపడి లేచేటట్లు చేశాయి.

ధడేల్, ధడేల్‌మనే శబ్దాలతో చెవులు ప్రకంపిస్తోంటే తల ఎత్తి కోపంతో ఎదురింటి వైపు చూశాడు. అంతే నిద్రమత్తు, రాత్రిమత్తు క్షణంలో మాయమయ్యాయి.

కళ్ళు మిరుమిట్లు గొలిపే సౌందర్యరాశి, మెరుపుతీగలా మెరిసిపోతోన్న లావణ్యవతి, సోయగాలొలికే కళ్ళతో , హాయిగా కులికే ఒళ్ళుతో, బారెడు జడను ముందుకు తీసుకొని కూలీలకు చేతులతో సైగలు చేసి చూపిస్తోంది.

ఆమె మాటలు కోయిలపాటకన్నా మిన్నగా శ్రవణానందం కల్గిస్తోన్నాయి. అవి అరుపులు కావు రాగాలాపనలు. అలా కన్నార్పకుండా ఎంతసేపు చూశాడో కూలీలకు డబ్బులిచ్చి చివర మిగిలిన బ్యాగును తీసుకొని గేటువేస్తూ ప్రదీప్‌ని చూసి చిన్నగా నవ్వి లోనికి వెళ్ళింది. అంతే ప్రదీప్ మనను దూదిపింజలా ఊహాల్లో తేలిపోసాగింది.

"ఒరేయ్! ఒంటరి తనానికి స్వస్తి చెప్పు
బ్రహ్మాచర్యాన్ని త్యజించు.
ఆమెను అనుభవించు...."

ఎలా.... ఎలా....?

పరిచయం పెంచుకో, గుండె లోతులవరకు ప్రేమించి, ఒప్పించి, మెప్పించి, పరిణయ మాడు.

అప్పుడు.... అప్పుడు..... మనస్సుతో మాట్లాడుకోసాగాడు. అద్దం ముందు నిలబడి ప్రతిబింబంతో ముచ్చటించసాగాడు.

ఆమెను చూడాలన్న తహ, తహ, మాట్లాడాలన్న కువ, కువ మరీ ఎక్కువయ్యాయి. తొలి చూపులోనే ఆమెకు మనసిచ్చేశాడు.

ఈడియట్! ఆమె ఎవ్వరో తెలుసుకో. ఒంటరిగా ఉంటుంది కనుక మంచి చెడ్డలు విచారించు. ఆత్మారాముడు ప్రభోదించాడు. గది తలుపులు ఎవరో కొట్టడంతో అంతరాయం కల్గింది. వెళ్ళి తలుపుల్ని తీశాడు.

ఎదురుగా ఆమె.

గుండె దడదడ కొట్టుకోసాగింది.

"సారీ! లోనికి రావచ్చా?"

"ఓ ష్యూర్"

"అబ్బా! గది చాలా నీటుగా, అందంగా అమర్చారు."

"థాంక్స్" లోలోపల మురిసిపోతూ అన్నాడు.

"చిన్న సహాయం చేస్తారా?"

"చెప్పండి" చేతులు కట్టుకొని వినయంగా అడిగాడు.

ఆమె పక్కున నవ్వింది.

"అదేంటండి సహాయం కావాలని వచ్చింది నేను. మీరలా..."

"సారీ చెప్పండి."

"అందరిళ్ళలో కరెంటుంది మా యింట్లో లేదు ఒక్కసారి ఫ్యూజ్ చెక్ చేస్తారే మోనని...."

"ఫ్యూజ్ పోయిందా?"

"అదే చెక్ చేయమంటున్నాను."

ఆమెతో మాట్లాడుతోంటే నాలిక మొద్దుబారుతోంది. మాటలు తడబడుతు న్నాయి. గుండె దడదడమంటోంది.

"వదండి."

"ప్లీజ్" ఆమె బ్రతిమిలాడుతోంటే ఇష్టమున్నా లేనట్లు మొహం పెట్టి "మీకెందుకండి శ్రమ" అన్నాడు.

"దీంట్లో శ్రమేముంది మీరు గెస్టులు."

"అమ్మో అలా అనకండి ఈ రోజు కాఫీ అలవాటు చేస్తే రేపటినుంచి ప్రతిరోజు రావాలనిపిస్తుంది."

"అలాగే తప్పకరండి . నేను కూడా ఒంటరిగా వుంటున్నాను. మీలాంటి మంచి మిత్రులు దొరికితే నాకూ టైం పాసవుతుంది."

హమ్మయ్య అనుకున్నాడు. తన మార్గం సులువైందీని మురిసిపోయాడు.

అతని దినచర్య మారిపోయింది. ప్రొద్దున ఒక గంట, సాయంత్రం ఒకగంట ఆమె యింటికి వెళ్ళసాగాడు. మాటల్లో పెళ్ళి కాలేదనీ, తల్లి తండ్రులు లేరని, ఈ యిల్లు ఆస్తిగా వచ్చిందని తెలుసుకున్నాడు.

# వన్‌వే లవ్

## మల్లం శ్రీహరి

"వదండి" అంటూ ఆమెతో వెళ్ళాడు.

"కరెంట్ లేకుంటే ఈ ఎండాకాలం మరీ కష్టమండీ. ఈ వెదవ కరెంట్ వాళ్ళకు ఓ టైమ్ వుండదు పాడు వుండదు. వాళ్ళకు యిష్టమొచ్చినప్పుడల్లా కరెంట్ తీసేస్తారు."

"అయ్యో! ఇప్పుడు కరెంట్ పోలేదండీ. మా యింట్లో ఫ్యూజ్ ప్రాబ్లమ్."

ఆమె మాటతో తన అనవసర ప్రసంగం ఆపాడు ఫ్యూజ్‌వైర్ మార్చాడు. కరెంట్ రాగానే ఆమె మొహంలో ఏదో కాంతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

"థ్యాక్సండి."

"అబంఠ! దాన్దేముందండి."

"కూర్చొండి కాఫీ త్రాగి వెళ్దురు."

"హలో శాంతి గారూ ఈ రోజు మీ ప్రోగ్రామ్ ఏమిటి?"

"ఏముంది ఈ నవల పూర్తిగా చదవటం, కాస్సేపు నిద్రపోవడం. ఆ తర్వాత సాయంత్రం మీ రాకకై ఎదురు చూడటం" పెళ్ళయిన తర్వాత భార్య ఎలా మాట్లాడుతుందో అలా మాట్లాడింది.

తన ప్రేమ విషయం ధైర్యం చేసి చెప్పాలనుకున్నాడు. కాని ముందుగా ఆమె నోటితో "ఐ లవ్ యూ" అని చెప్పించాలి. ఆ తర్వాత తను ఆమెను ఎంత ఘాటుగా ప్రేమిస్తున్నాడో తన హృదయాన్ని ఆమె ముందు పరచాలనుకొన్నాడు.

"ఎప్పుడు ఈ హాల్లోంచి బయటికి

వంపిస్తారు లోవల ఇళ్ళు చూపించరా?" అడిగాడు చొరవగా ప్రదీప్.

నవ్వుతూ "రండీ" అంటూ ఇల్లంతా చూపించింది. ఆమె గది ఓ లైబ్రరీలా వుంది. అందంగా బైండింగ్ చేయబడి, ముత్యాల్లాంటి అక్షరాలతో వ్రాయబడ్డ " ది లవ్" అన్న వుస్తకాన్ని తీసుకొన్నాడు.

"శాంతగారూ! నేనీ బుక్ చదివిస్తాను తీసుకోనా?" ఆమెను క్రీగంట చూస్తూ అడిగాడు ప్రదీప్.

"అది నా ప్రాణం జాగ్రత్తగా తిరిగియిస్తానంటే తీసుకోండి" నవ్వుతూ చెప్పిందామె.

అతనికి అది చదవాలని కాదు. ఆమెకిష్టమైన వస్తువు తన దగ్గర వుండాలని...

ఆ వుస్తకాన్ని తాకుతోంటే ఆమెను తాకినంత అనుభూతి పొందసాగాడు. దాన్ని నిమరసాగాడు, ముద్దాడసాగాడు, రెండు చేతుల్తో వట్టుకొని హృదాయానికి హత్తుకోసాగాడు.

మరునటి రోజు శాంతిని దూరంగా చూసి ఆమెను కొంచెం సేవు ఏడిపించాలని వుస్తకాన్ని దాచాడు.

"ఏమండీ ఆ వుస్తకం చదివారా?" ఆత్రంగా అడిగిందామె.

అబ్బే లేదండి ఆఫీసులో టైం దొరుకుతుంది కదాని తీసుకెళ్ళాను. కానీ ఎక్కడ పెట్టానో ఏమిటో ఆ బుక్ కనిపించడం లేదు."

అతని మాటలు వూర్తి కాకముందే అతని చెంప చెళ్ళుమంది.

ఆమె మొహం కోవంతో ఎర్రబడింది.

ముక్కువుటాలు ఎగిరెగిరి వడుతున్నాయి.

చెక్కిళ్ళపై జారిన కన్నీళ్ళను తుడుచుకుంటూ కోవంగా అతన్ని చూస్తూ బయటికి వెళ్ళిపోయింది శాంతి.

ఇంత చిన్న విషయానికి ఎందుకు కొట్టిందో అర్థంకాక నిశ్చేష్టుడై చెంవను నిమురుకుంటూ నిలబడ్డాడు ప్రదీప్.

**********

సాయంత్రం ఆ వుస్తకం తీసుకొని ఆమెయింటికెళ్లాడు.

"సారి ప్రదీప్. ప్రొద్దున జరిగిందానికి క్షమించు."

మౌనంగా ఆ వుస్తకాన్ని ఆమె చేతికిచ్చాడు.

ఆ వుస్తకంపై అతనిముందే ముద్దుల వర్షం కురిపించసాగింది.

ఆ ముద్దులన్ని తనకే అన్నట్లు ఫీలయ్యాడు. ఆమె ఇవ్వుడు తనను ప్రేమిస్తున్నట్లు చెబుతుంది. తాను చెబుతాడు. వరవశంతో ఆమె తన కౌగిలి చేరుతోంది.

అవ్వుడు....ఆమెను... ఊహించుకోసాగాడు ప్రదీప్.

"ప్రదీప్ ఈ వుస్తకం నా ఆరవప్రాణం దీన్ని వ్రాసిన "నా బాయ్ ఫ్రెండ్ రోహిత్" నామీద ప్రేమతో నాకంకితమిచ్చాడు. అందుకే అతని గుర్తుగా దీన్ని కాపాడుకుంటున్నాను. అతను అమెరికా నుంచి రాగానే మేమిద్దరం పెళ్ళి చేసుకోబోతున్నాము."

ఆ మాటలకు వక్కలో బాంబువడ్డట్టు అదిరిపోయాడు ప్రదీప్.

ఆమెను ఉడికిద్దామనుకున్నాడు. కానీ తానే అనవానంగా ఉడికిపోతోన్నాడు.

రోహిత్‌ను మనసులో బండబూతులు తిట్టుకుంటూ, మరొక ప్రక్క అతని అదృష్టాన్ని మెచ్చుకుంటూ, ఇంకో ప్రక్క తన దురదృష్టాన్ని నిందించుకుంటూ గబ, గబ బయటికి నడిచాడు ప్రదీప్.

